


నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
# సూర్య
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
మంగళవారం
18-6-2024
పేజీలు 6


# బాబాయ్ - అబ్బాయ్‌కి ఘన స్వాగతం



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** విశాఖ విమానాశ్రయంలో సోమవారం కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఎంపికైన తరువాత తొలిసారిగా విశాఖ వచ్చిన వీరికి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు కూటమి నాయకులు,

అభిమానులు, శ్రేయోభిలాషులు పూలదండలు, బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఆయన వచ్చిన సందర్భంగా విశాఖ విమానాశ్రయం పెద్ద ఎత్తున నినాదాలతో మార్మోగిపోయింది. విమానాశ్రయం నుంచి ఎన్‌ఏడీ, మద్దిలపాలెం మీదుగా ర్యాలీగా బయలుదేరి శ్రీకాకుళం జిల్లాకు వెళ్లారు.

# చీకట్లో గుంపులుగా ఉంటే.. పోలీస్ చర్యలు

**- రాత్రి 8 తర్వాత గుంపులుగా ఉండకూడదు - దిశా చట్టం లేదు.. అవన్నీ మహిళా పోలీస్ స్టేషన్లే -గంజాయిని అరికట్టడానికి టాస్క్‌ఫోర్స్ -హోంమంత్రి వంగలపూడి అనిత**



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** చీకట్లో గుంపులు గుంపులుగా తిరిగే వారిపై పోలీసుల చర్యలు ఉంటాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాత్రి 8 గంటల తర్వాత అలా ఎక్కడ కనిపించిన ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విశాఖ సర్క్యూట్ హౌస్‌లో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గంజాయి తీసుకున్న వారికి సంబంధించిన సమాచారం ఇస్తే పారితోషికం ప్రకటిస్తామని ప్రకటించారు. గడిచిన అయిదేళ్లలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, పోలీసులకు ఎలాంటి అలవెన్స్‌లు ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. ఏపీలో విచ్చలవిడిగా గంజాయి వాడకం పెరిగిపోయిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, మాజీ సీఎం జగన్ గంజాయిని కట్టడి చేయడానికి కనీసం ఒక్క రివ్యూ కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. విశాఖను పరిపాలనా మిగతా 2లో

## పార్టీకి ప్రభుత్వానికి
# మధ్య వారధి మీరే

**-మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం -సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి**




**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా మిగతా 2లో

# కాసుల పంటగా మారుతున్న ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు

**-లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి -శ్రీరామ దాసుడు గా మారిన రెవెన్యూ అధికారి -అక్రమ వసూళ్లుతో రెవెన్యూ కార్యాలయానికి సోకులు -ప్రహరీ, రేకులు షెడ్ ఏర్పాటు**



**కురుపాం, జూన్ 17, మేజర్‌న్యూస్:** కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని అనధికార లేఅవుట్ లు, ఆక్రమిత ప్రభుత్వ భూములు లో రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు లు వారికి కాసుల పంట గా మారుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఖజానా కు చేరాల్సిన అధిక మొత్తం పలువురు అధికారులు జేబుల్లో కి చేరుతున్నాయనేది బహిరంగ విమర్శ.రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఏదైనా సంస్థ రియలెస్టేట్ లే అవుట్ వేయాలంటే ముందు గా గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ నుంచి ప్లానింగ్ అప్రూవల్ టౌన్ ప్లానింగ్ శాఖ కు తమ లేవుట్ లో రహదారి, మురుగు కాల్వలు, త్రాగునీటి, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేసిన మిగతా 2లో

# ఏపీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు!

**-డిప్యూటీ స్పీకర్ పదవి కోసం జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పేరు పరిశీలన - ప్రభుత్వ చీఫ్ విప్‌గా ధూళిపాళ్ల నరేంద్రను నియమించే ఛాన్స్**

**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:**లరాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడుని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్ పదవి జనసేనకు దక్కే అవకాశం ఉంది.. డిప్యూటీ స్పీకర్ పదవి కోసం జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పేరును పరిశీలిస్తున్నారు.. మరోవైపు ప్రభుత్వ చీఫ్ విప్‌గా ధూళిపాళ్ల నరేంద్రను నియమించే ఛాన్స్ ఉందంటున్నారు. త్వరలోనే వీటిపై అధికారిక ప్రకటన ఉంటుందని చెబుతున్నారు. కాగా, ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.. ఇప్పటికే సీఎం, మంత్రివర్గం



ప్రమాణస్వీకారం.. మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తి కాగా.. ఇప్పుడు స్పీకర్ ఎన్నికపై కసరత్తు చేస్తోంది. అధికార పక్షం.. ఏపీ స్పీకర్ పేరు ఎంపిక దాదాపు ఖరారు అయినట్టుగా తెలుస్తోంది. అయితే, ఈ నెల 19వ తేదీన ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నట్టు చెబుతున్నప్పటికీ.. ఈ తేదీలు మారే అవకాశమున్నట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆ రోజు ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు సభలో సీనియర్ ఎమ్మెల్యేను ప్రోటెం స్పీకర్‌గా ఎన్నుకుంటారు. ఆ తర్వాత స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను సభ్యులు మిగతా 2లో

# 6 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు అరెస్ట్

**వేగవంతంగా చేదించిన పోలీసులు**



2లో

## పేద ప్రజలకు మరింత మెరుగైన
# వైద్య సేవలు అందించాలి

**కేజీహెచ్ విభాగాధిపతులతో పరిచయ కార్యక్రమంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**




**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో అత్యధిక మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య మిగతా 2లో

## ప్రతి నియోజకవర్గంలో ఉన్న సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తా

**-పారాది, సీతానగరం బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి చేయడం జరుగుతుంది -గ్రోత్ సెంటర్ లో పరిశ్రమలు ఏర్పాటు కు సిద్ధం -మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**బొబ్బిలి, జూన్ 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో భారీ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని నూతన రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు మరియు ఎన్ ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన కోటలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన పత్రికా విలేఖరుల మిగతా 2లో

# రాజకీయ మైత్రికి ఆదర్శం ఎన్డీయే కూటమి

**-భీమిలి మెజారిటీ రీ సౌండ్ పక్క రాష్ట్రాల్లోనూ మారు మోగుతోంది -విజయోత్సవ సభలలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



2లో

# జగన్మోహన్ రెడ్డి సొంతానికి వాటిని నిర్మించలేదు

**-ఇవి ప్రభుత్వ భవనాలు.. సద్వినియోగం చేసుకోండి -ప్రభుత్వానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సూచన**




**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** రుషికొండపై నిర్మించిన భవనాల విషయంలో ప్రభుత్వ ప్రతినిధులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం

# త్యాగాలకు మారుపేరు బక్రీద్

**మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు -భక్తిశ్రద్ధలతో వేడుకలు**



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. భక్తిభావం వెల్లివిరిసింది. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు ప్రత్యేక సందేశం ఇచ్చారు. త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ ముస్లిం సమాజంలో సాటివాళ్లపై ప్రేమాభిమానాలు పంచేందుకు ప్రేరణ ఇవ్వాలని సూచించారు. నిస్వార్థ సేవాగుణానికి సంకేతం బక్రీద్ అని పేర్కొన్నారు. ఈద్గాల్లో సామూహికంగా ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకంక్షలు తెలుపుకున్నారు. పలువురు పేదలకు దాన ధర్మాలు చేశారు. నగరంలోని ముస్లింలు కొత్త బట్టలు ధరించి మసీదులవైపు సాగారు. ఇమాం నాజిమ్ రజా బక్రీద్ విశిష్టతను తెలియజేశారు. హిందూ ముస్లింలు ఒకిరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంతో మత సామరస్యం వెల్లివిరిసింది. ఈద్గాల వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాపై వున్న విశ్వాసాన్ని చాటుతూ... త్యాగాలకు మారుపేరుగా ఈ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెక్రెటరీ షేక్ బాబి, విశాఖ పార్లమెంటరీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, నార్త్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

**అల్లా ఆశీర్వాదంతోనే : నజీర్**

**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** అల్లా ఆశీర్వాదంతో చంద్రబాబు నాయుడు మరల ముఖ్యమంత్రిగా కొలువుదీరారని, రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు. బక్రీద్ సందర్భంగా అక్కయ్యపాలెం చిన్నూరు మసీదులో సోమవారం నజీర్, 26వ వార్డ్ కార్పొరేటర్ ముక్క శ్రావణి ముక్క కిషోర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్యాగనిరతి, శాంతిజీవనం, ప్రేమ, పరమత సహనానికి ప్రతీకైన బక్రీద్ పండుగ సందర్భంగా మిగతా 2లో



# విశాఖ పోర్టు పనితీరును అభినందించిన బీజేపీ సీనియర్ నేత జీవీఎల్

**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** విశాఖ పోర్ట్ అథారిటీ (వీపీఏ) ప్రపంచ ర్యాంకింగ్ లో అగ్రస్థానానికి చేరుకోవడం అభినందనీయమని మాజీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అన్నారు. ఈ మేరకు సోమవారం పోర్టు ఛైర్మన్ అంగముత్తుతో భేటీ అయ్యారు. 2023 సంవత్సరానికి తాజా గ్లోబల్ ర్యాంకింగ్స్ లో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఏ) 62.29 ఇండెక్స్ పాయింట్లతో 20 వ స్థానాన్ని, కంటైనర్ పోర్ట్ పనితీరు సూచికలో 19వ స్థానాన్ని పొందడం పోర్టు యొక్క అద్భుతమైన పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఒక సంవత్సరంలోనే 102 స్థానాలు ఎగబాకి ప్రస్తుత స్థానానికి చేరుకోవడం నౌకాశ్రయం యొక్క గణనీయమైన పురోగతి, అభివృద్ధిని స్పష్టంగా తెలియచేస్తుంది అని కొనియాడారు. కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వశాఖ తన ఎక్స్లో పోస్ట్ పేర్కొనడం జరిగిందన్నారు. సముద్ర వ్యాపారంలో ఒక ముఖ్యమైన ప్రమాణంగా భావించే సూచిక అయిన నౌకలు రేవులో ఉండే కాలాన్ని బట్టి ప్రపంచవ్యాప్తంగా కంటైనర్ నౌకాశ్రయాల సామర్థ్యాన్ని కంటైన మిగతా 2లో



## నేడు ఉదయం 9 నుండి
# 6 గంటల వరకు పవర్ కట్

**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పప్పుల వీధి, మార్కెట్ పరిసర ప్రాంతాలు జోగిపేట, మఠం వీధి, బైరాగి వీధి పరిసర ప్రాంతాలలో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు. విరిగిన పాడైపోయిన విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు చేపడుతున్నట్లు వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందువల్ల విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడు తుందని వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాలువుల్లోని మురుగు నీరు వీధిలోన పారు



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** మురుగ కాలువలలో ప్రవహించవలసిన మురుగునీరు ప్రధాన రహదారి వెంబడి నలుగురు నడిచే త్రావలో ప్రవహిస్తూ వీధిని మురికి కూపములా మారుస్తుంది. ఈ పరిస్థితి నరసన్నపేట మండలం ,జమ్ము గ్రామం లో ప్రధాన వీధిలో దర్శనమిస్తుంది. రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాలువ కొట్టివేసి 8 నెలలు కావొస్తుంది.దానిని పునర్నిర్మాణం చేసే పని చేపట్టకపోవడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు వాపోతున్నారు. దీనితో గ్రామంలో ఉన్న ప్రజలకు డెంగ్యూ,టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామా సచివాలయంలో పిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పటివరకు ఎటువంటి చర్యలకు ఉపక్రమించని సచివాలయ సిబ్బంది నిర్లక్ష్య ధోరణివల్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ మండల అధికారులకు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ స్థలంలో బడ్డీ తొలగింపు



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయాల సముదాయం, మహిళా మార్ట్ వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని కొందరు వ్యక్తులు ఏర్పాటుచేసిన బడ్డీ తొలగింపు ప్రక్రియను గ్రామపంచాయతీ ఈవో ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారంనిర్వహించారు. ఆదివారం కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని బడ్డీ పెట్టారనే సమాచారం మేరకు స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది తొలగింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలనుఆక్రమించుకున్న ఆక్రమణదారులపై కఠిన చర్యలు చేపడతామని ఈవో హెచ్చరించారు.

# 117 జిఓ వెంటనే రద్దు చేయాలి




**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నెల్లూరు లో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యాయులు సమస్యలు పై శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి. మాట్లాడుతూ జీవో 117 రద్దు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల లో 1నుండి 5 తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాల లు బలోపేతం చేయాలని, పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ తో సంబంధం లేకుండా1.7.2023 నుండి మెరుగైన పి ఆర్ సి అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న
# సత్య సాయి జూనియర్ కాలేజ్
### ఎంపి జెపిసి విద్యార్థి నాయకులు

**బొబ్బిలి, జూన్ 17, మేజర్‌న్యూస్:** సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న సత్య సాయి జూనియర్ కాలేజ్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి చేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెలవు ప్రకటించిన రోజుల్లో తరగతులు నిర్వహించడం నిబంధనలకు వ్యతిరేకమని తెలిపారు. అయినా కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సోమవారం తరగతులు నిర్వహించడంపై విద్యార్థులు విద్యార్థి జేఏసీ నాయకుల్ని కళాశాలకు వెళ్లి తరగతులకు సెలవు ఇప్పించడం జరిగింది. ఇవే కాకుండా ఆహ్లాదపరిచే ఆదివారం సెలవు దినాలు కూడా తరగతులు నిర్వహిస్తు న్నట్టు విద్యార్థులు తెలియజేశారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి సద ర కాలేజ్ పైన చర్యలు తీసుకోవాలని సంఘ నాయకులు కోరారు .ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనిల్, కార్తీక్, వెంకటరమణ, పట్నాయక్ పాల్గొన్నారు.

## వర్షానికి కొట్టుకు
# పోయిన పారాది బ్రిడ్జి
### రెండు జిల్లాల రాకపోకలకు అంతరాయం



**బొబ్బిలి, జూన్ 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పారాది దగ్గర తాత్కాలికంగా నిర్మించిన కాజువే పైనుంచి వచ్చిన వరద నీరు కారణంగా పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ మేరకు రెండు జిల్లాల కు సంబంధించిన భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే భారీ వాహనాలను తెర్లాం మండలం మీదుగా తరలించడానికి పోలీసులు చర్యలు చేపట్టారు. ఇప్పటికైనా పారాది బ్రిడ్జి శాశ్వత పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# కళాసి కార్మిక నూతన కార్యవర్గం





**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాశీలకు సమగ్ర చట్టం అమలు చేయాలని కలసి కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. చిన్నారావు, కే. సురయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు సోమవారం పిన్నింటి పేట గ్రామంలో కళాసి కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ప్రమాద బీమా సౌకర్య అమలు చేయాలని డిమాండ్ చేశారు కళాసిలంతా తమ సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పిన్నింటపేట, బెలమర కళాసీ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బి.రామారావు, ఉపాధ్యక్షులుగా కొయ్యాన. మల్లేశు, కోశాధికారిగా కలగ.సింహాచలం ,కమిటీ సభ్యులుగా కే. బైరాగి , వీరన్న, మల్లేశు, వీరస్వామి,పోతయ్య రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# స్ఫూర్తి ప్రదాతలు 'ఈ అవనీలు'
### - నిత్య సేవకులకు గుర్తించటం ఒక బాధ్యత
### - జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన.అనిల్



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** స్ఫూర్తి ప్రదాతలు "ఈ అవనీలని" అమ్మ అవనీ, నేల తల్లి అనే పదానికి అర్థం వినటానికే కాకుండా అమ్మతనాన్ని గుర్తుచేస్తూ, అమ్మ పడ్డ కష్టాన్ని గుర్తు తెస్తుందని జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన.అనిల్ కుమార్ సోమవారం అన్నారు. నగరంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలలో సభ్యులుగా ఉంటూ, వృత్తి రీత్యా మగవారికి ధీటుగా ఉద్యోగపయణంచేస్తూ, అటు ఇంటి బాధ్యతను సంతోషంగా నిర్వర్తిస్తూ, భర్తకు తోడుగా, కుటుంబానికి అండగా ఉండాలనే తపనతో నిర్విరామానికి తావులేకుండా కష్టపడుతున్న ప్రతీ తల్లికి వందనమన్నారు. ఎప్పుడు ఎవరికి అవసరం వచ్చిన, మేమున్నామంటూ అడుగులు వేస్తున్న నగర నారీమణులు, బయాలజీ ఉపాధ్యాయురాలు కరకవలస సౌజన్య, గృహిణి రౌతు సుప్రజ, స్టాఫ్ నర్స్ గిరజాల మహాలక్ష్మి, లైన్ జోగి. భారతి, రవీంద్రభారతిలో ఐదవ తరగతి విద్యార్థిని చిన్నారి ఉర్లాం. ట్వింకిల్ పట్నాయక్ లకోసం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. నిత్యం సేవలకు తన సమయాన్ని కేటాయిస్తూ నిమగ్నమవుతున్న సందర్భంగా జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం వ్యవస్థాపకులు జామి బీమా శంకర్, శ్రీకాకుళం మెయిన్ వైస్ ప్రెసిడెంట్ ఉర్లాం. శివతేజ లసహకారంతో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ తరుపున ప్రశంసా పత్రాలను అందజేసి మనమంతా వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

# అవకాశాలను సద్వినియోగపరుచుకోండి
### ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు





**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** డిగ్రీ పూర్తి అవగానే అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపరచుకుంటే మంచి భవిష్యత్ కు పునాది అవుతుందని, గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు సోమవారం అన్నారు. కళాశాలలో జరిగిన జాబ్ మేళా ముగింపు కార్యక్రమంలో అయన 'పి.జి తరువాత ఉద్యోగం కోసం ప్రయత్నం చేయటం కన్నా, డిగ్రీ పూర్తి అయిన వెంటనే ఇటువంటి వాటిలో పాల్గొని ఉద్యోగస్తులయి వృత్తి నైపుణ్యంలను పెంచుకొనే దిశగా కెరియర్ ను నిర్మించుకోవాలని అయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళా లో ఆరు ప్రముఖ సంస్థలు వివిధ హొదాలలో ఉద్యోగాల భర్తీ కోసం పాల్గొన్నాయి. వందకు పైగా విద్యార్థులు జిల్లా, జిల్లాయెతర ప్రాంతాలనుంచి వచ్చి పాల్గొన్నారు. వీరిలో అరవై మందికి ఈ సమావేశం లో నియామక పత్రాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు, సి. ఆర్. టి. ట్రైనర్ రవి, ఐ.క్యూ.ఏ.సి డా. మార్తండ కృష్ణ,ప్లేస్ మెంట్ అధికారి కె. బాల సుందర్, వంగ మహేష్, రాజ కుమార్, బాలాజీ, మహేష్, ధన్వంతరీ, రమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శంకరన్న కోసం అప్పన్నకు మొక్కు
### -కాలినడకన సింహాచల యాత్ర
### -దమ్మలవీధి యువకుని అభిమానం



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** అభిమానానికి హద్దులుండవు. తాము అభిమానించే హీరోలయినా, నాయకులయినా వారికోసం ప్రాణాలకు తెగించే అభిమానులను కూడా చూసాం. అటువంటి కోవలోకే వస్తాడు దమ్మలవీధికి చెందిన యువకుడు పొన్నాడ ప్రసాద్. ఎన్నికల్లో తన అభిమాన నాయకుడు గొండు శంకర్ అత్యధిక మెజారిటీతో గెలిస్తే కాలినడకన వచ్చి దర్శనం చేసుకుంటానని సింహాద్రి అప్పన్నకు మొక్కుకున్నాడు. ప్రజల అభిమానం, ఆదరణ, ఆ దేవుని కరుణాకటాక్షలతో ప్రసాద్ సంకల్పం నెరవేరింది. దీంతో తన మొక్కును చెల్లించుకునేందుకు పొన్నాడ ప్రసాద్ కాలినడకన సింహాచలం బయలుదేరి వెళ్ళాడు. కాగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడులకు స్వాగతం పలికేందుకు విశాఖపట్నం వెళుతున్న శాసనసభ్యులు గొండు శంకర్ ఆనందపురం వద్ద పాదయాత్రతో సింహాచలం వెళుతున్న తన అభిమాని ప్రసాద్ ను కలసి సంఘీభావం తెలిపారు. తన విజయం కోసం అప్పన్నను మొక్కి దర్శనానికి వెళుతున్న ప్రసాద్ అభినందన పూర్వక కృత జ్ఞతలు తెలియజేస్తూ చిరుసత్కారం చేసారు. అభిమానుల అండదండలే తన విజ యానికి కారణమని వారి ఋణం జన్మజన్మలకు తీరుచుకోలేనిదని శంకర్ పేర్కొన్నారు. అభిమానులకు అండగా తాను ఎల్లప్పుడూ ఉంటానని స్పష్టం చేసారు.

# అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న
### ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** సమాజంలో అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. త్రినాథ్ స్వామి మహోత్సవాల సందర్భంగా నగరంలోని ఫాజుల్ బాగ్ పేటలో ఉన్న రెడ్డిక వీధిలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు ఎదుటి వారికి ఎంత దానం ఇచ్చినా ఇంకా చాలు అనే మాట ఎందుకో కానీ మనీషి అనడు అని, కేవలం.. అన్న దానం లో మాత్రమే అప్పటి వరకు ఇక చాలు అన్నడం వింటామని చెప్పారు. కాబట్టి మనిషి కోరికను ఇక చాలు అని అనిపించే అన్న దానం చేస్తేనే దాతకు సంతృప్తి ఉంటుందని తెలిపారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని పురాణాల్లో ఉందని పేర్కొన్నారు. ఎందుకంటే 'దానాలన్నింటిలో అన్నదానం గొప్పది'. ఇదే విషయాన్ని మన పెద్దలు కూడా చెబుతుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు రామిరెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మద్యం షాపుల్లో గతంలో పనిచేసిన వారినే నియమించాలి
### ఏపీ లిక్కర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ చంద్రావు



**విజయనగరం బ్యూరో, జూన్ 17, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రాబోయే నూతన మద్యం పాలసీ విధానంలో గతంలో పనిచేసిన వారికి అవకాశం కల్పించాలని ఏపీ లిక్కర్ వర్కర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ చంద్రావు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం విజయనగరం పట్టణంలో ఆయన 2019 కన్నా ముందు మద్యం షాపుల్లో పనిచేసిన నౌకరణామాలు. హెల్పర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రలో 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నూతన మద్యం విధానం పాలసీలు తీసుకువచ్చి ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారని అందులో గతంలో పనిచేసిన వారిని కాదని కొత్తవారిని నియమించింది. అప్పటివరకు పనిచేసిన వేల కుటుంబాలు రోడ్డును పడ్డాయి. ఈ విషయంపై అప్పటి ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రయోజనం .. మద్యం షాపుల్లో పనిచేసిన వర్కర్స్ అందరూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును. లోకేష్ బాబు ను కలిసి బాధలను మొరపెట్టుకున్నామని వెంటనే ఇరువురు స్పందించి రాష్ట్రంలో 2024లో తెలుగుదేశం పార్టీ అధికారులకు వచ్చిన వెంటనే మీ అందరికీ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అనుకున్నట్టుగానే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిందని ఈనెల 10న . ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబును కలిసి వినత పత్రాన్ని సమర్పించామని తెలిపారు ఈ విషయంపై లోకేష్ బాబు స్పందించారన్నారు. కనుక రాష్ట్రంలో ఏర్పడబోయే కొత్త మద్యం షాపుల్లో గతంలో పనిచేసిన వారికి అవకాశం ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరినట్లు తెలిపారు. జిల్లా ఉన్న వర్కర్స్ అందరూ సమావేశమైనందుకు రాష్ట్ర లిక్కర్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి భాస్కరరావు. కే సుధాకర్. ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ ఖాన్. వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున గౌడ్. ఉప ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

# తగ్గిన ధారా.. పెరిగిన దాహం..



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ పరిసర ప్రాంతాల పరిధిలో గ్రామపంచాయతీ ద్వారా నీటి సరఫరా చేసే మంచినీటి కొళాయిలో నీటి దార తగ్గి, త్రాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగునీరు చిన్నపాటిధారతో కేవలం పది నిమిషాలు మాత్రమే సరఫరా చేయడంతో వీధి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వేసవిదృశ్య బావుల్లోని నీరు ఇంకిపోవడం వల్ల నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని ఇటువంటి సమయంలో త్రాగునీరు అందించడంలో సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని వీధులకు సరిపడా పబ్లిక్ ట్యాప్ లేకపోవడం ఉన్న రెండు మూడు కుళాయిల ద్వారా అందరికీ సరిపడా నీరు అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీధివాసులు వాపోతున్నారు. వీధివాసుల ఫిర్యాదు మేరకు పరిశీలించిన ఈవో సరిపడ త్రాగు నీరుసప్లై చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గాంధీనగర్ నాలుగో వీధిలో త్రాగునీటి ఇబ్బందులను తెలుసుకున్న సర్పంచ్ మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి త్రాగునీటి కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# జాతీయ స్థాయిలో ఎంపిక

**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఈ నెల 16 వ తేదిన శ్రీకాకుళం అర్చరీ అసోసియేషన్ ఆదిత్య అర్చరీ అకాడమీ ప్రాంగణం లో నిర్వహించిన జిల్లా స్థాయి అర్చరీ పోటీలలో అకాడమీ కి చెందిన 16 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో జరిగే ఇండియన్ రౌండ్స్, రికర్వ్ డు రౌండ్, కాంపౌండ్ రౌండ్స్ పోటీలకి ఎంపిక అయినట్టు ప్రతినిధి చెట్టికం రాజకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. అకాడమీ ప్రారంభం నుంచి ఈ విధమైన పోటీలకు అతిధ్యం ఇస్తూ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను తయారు చేస్తున్నామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చరీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎల్. చిట్టిబాబు, ఒలంపిక్ అసోసియేషన్ జెనరల్ సెక్రటరీ ఎం. సాంబమూర్తి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం. వి. రమణ, చల్లా జగదీశ్, అకాడమీ శిక్షకులు ఆరక భూషణ రావు, ఆరవ రాము,సంగమేశ్వరరావు, తల్లి దండ్రులు టి. వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, చంద్రమౌళి, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ చేరిన బాబాయ్, అబ్బాయ్
### స్వాగతం పలికిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేస్తున్న కింజరాపు కుటుంబ వారసులు, బాబాయ్, అబ్బాయిలు.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా నియమితులైన, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెనాయుడు, ఎంపీగా హ్యాట్రిక్ విజయం సాధించి కేంద్ర పౌరవిమానయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన యూత్ ఐకాన్ కింజరాపు రామ్మోహన్ నాయుడు తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం విశాఖపట్నం చేరుకున్న వారికి విమానాశ్రయంలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ హార్దిక స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు ఆయన వెంట పాల్గొని అచ్చెనాయుడు, రామ్మోహన్ నాయుడులకు ఘన స్వాగతం పలికారు.

## మంత్రులకు ఘనస్వాగతం
# పలికిన ఎమ్మెల్యే రమణమూర్తి



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ను విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి,శాఖ బాధ్యతలను చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడును అలాగే రాష్ట్ర మంత్రి గౌరవ కింజరాపు అచ్చెన్నాయుడును విశాఖ విమానాశ్రయం వద్ద పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికిన నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్, పంగ బావాజీ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఆ నీమియా వ్యాధిను
# పూర్తిగా నిర్మూలించాలి



**పార్వతీపురం రూరల్, జూన్ 17, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతాల్లో అత్యధికంగా వంశపార పర్యంగా వస్తున్న సికిల్ సెల్ అనీమియా వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలని వస్తున్న 2047 ఏడాది లోపు నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మండలంలోని పెదగొండపల్లి పీహెచ్సీ వైద్యురాలు అనూష, ధరణి అన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యధికంగా గిరిజన్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయని ,40 ఏళ్ల లోపు వారిలో వీటిని గుర్తించవచ్చని అన్నారు. రోగ లక్షణాల్లో భాగంగా రోగికి రక్తహీనతతో పాటు అలసట, గర్భధారణ సరిగా రాకపోవడం వంటివి జరుగుతుంటాయని తెలిపారు. ఇప్పటికే పీహెచ్సీ పరిధిలో గల అనేక గ్రామాల్లో రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని అనుమానితులకు ఈ నెల 19వ తేదీన స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తిస్థాయిలో రోగ నిర్ధారణ కార్యక్రమం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా అన్నారు .ఇప్పటికే పీహెచ్సీ ,సబ్ సెంటర్లో వైద్య పరీక్షలు నిర్వహించి అనుమానితుల్ని గుర్తించడం జరిగిందని అన్నారు. రోగ నిర్ధారణ జరిగితే మందుల ద్వారా వీటిని నివారించవచ్చని ఈ అవకాశాన్ని బాధ్యత రోగులు సద్వినిగం చేసుకోవాలని కోరారు. ర్యాలీలో వైద్యులు తో పాటు ఎంపీహెచ్ఈఓ వెంకట్ నాయుడు , పీహెచ్ఎన్ పార్వతి, హెచ్.ఎస్ శంకర్రావు, హెచ్ వి తోపాటు ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఎంపీ సీఎం రమేష్‌కు అపూర్వ స్వాగతం



చోడవరం, జూన్ 17, మేజర్‌న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై మొదటిసారిగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి వచ్చిన సీఎం రమేష్ కు సోమవారం అపూర్వ స్వాగతం లభించింది. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు తో పాటు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కు షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు, ఫ్యాక్టరీ ఎండి సన్యాసి నాయుడు తదితరులు ఘన స్వాగతం పలికి, సాలువ కప్పి పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలోని సమస్యలను ఎంపీ అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నా యుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాస్‌కు స్వాగతం పలికేందుకు వెళ్లిన టిడిపి నేతలు




ఆరిలోవ, జూన్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకొని విశాఖ విమానాశ్రయానికి వస్తున్న పల్లా శ్రీనివాసు కి ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో తోటగరువు 12వ వార్డు కార్యాలయం నుండి అధిక సంఖ్యలో తరలివెల్లిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, ఒమ్మి పొలరావు, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సన్యాసమ్మ తల్లి ఒడ్డు పండుగ



దేవరాపల్లి, జూన్ 17, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక గ్రామ దేవత సన్యాసమ్మ తల్లి ఒడ్డు పండుగ (మంగళవారం) నిర్వహిస్తు న్నట్లు ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి లలితా నాయుడు తెలిపారు. ఈ ఒడ్డు పండుగ ప్రతి ఏడాది జూన్ మొదటి మంగళవారం జరుగుతుంది. జూన్ 4న జరగాల్సిన పండుగ ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు లెక్కింపు, ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది. నేడు సన్యాసమ్మ అమ్మవారికి గ్రామస్తులు పసుపు, కుంకుమలు సమర్పించి, మొక్కులు తీర్చుకోవాలని ఆలయ ధర్మకర్త లలితా నాయుడు తెలిపారు.

## నేత్ర పర్వంగా శ్రీ విశ్వేశ్వరస్వామి కల్యాణం



విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్: జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం శ్రీ విశ్వేశ్వరస్వామి వారు, శ్రీ బాలత్రిపుర సుందరి అమ్మవార్ల కళ్యాణం నేత్ర పర్వంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య కళ్యాణ వేడుకలు చూడముచ్చటగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఆలయంను సర్వాంగసుందరంగా అలంకరించారు. శ్రీ స్వామి వారి కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు తెలిపారు. ఈ నెల . 18,19,20తేదీల్లో హెరీమాలు తగ్గుతాయని 21న సాయంత్రం 5గంటలకు నాగవల్లి శేష హెరీమం,22న హెరీమాలు, 23 రాత్రి 8.30గం టలకు పుష్పాంజలి సేవ, మధ్యా హ్నం 12.30గంటలకు అన్న సమారాధన ఉంటుందన్నారు. కల్యాణోత్సవాల్లో లలిత, విష్ణు సహస్రనామ పారాయణం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవుళ్ళు కోరారు.

## గంటాకి గణస్వాగతం



ఆనందపురం, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపాలెం, సొంటియం గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజయోత్సవ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తను పట్ల నియోజవర్గ ప్రజలు చూపిన ఆదరభిమానాలకు మరువలేనివని తాను పోటీ చేసిన నియోజకవర్గంలో ఎప్పుడూ పోటీ చేయరన్న అపవాదును శాశ్వతంగా చెరిపేయాలనే బలమైన సంకల్పంతో భీమిలి నుంచే ఎన్నికల్లో పోటీకి దిగి, మీ అందరి ఆశీస్సులతో ఘన విజయం సాధించినట్లు గంటా తెలిపారు. ఎన్నికల ప్రచారాన్ని అన్నవరం గ్రామం నుంచి ప్రారంభించి రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజారిటీ 92,401 ఓట్ల తేడాతో గెలుపు అందించిన భీమిలి నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు, గత ఐదేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారు తనకు తెలిసేని అన్నారు. మీకున్ను సంబంధించిన అన్ని విషయాల్లో నేను మీకు ఉన్నానని అన్ని సౌకర్యాలు మీకు కల్పిస్తానని టిడిపి కార్యకర్తల్ను కాలర్ ఎత్తుకొని తిరగొచ్చని గంటా భరోసా కల్పించారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, బిజెపి ఇంచార్జ్ కంటి భక్తు రాము నాయుడు, మావిడిలోవ సర్పంచ్ బలి రెడ్డి చంటి, తర్లవాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, చందక మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పలరాజు,గండ్రెడ్డ రమేష్ బ్బాబు,మద్ది శేఖర్,ఎర్ర రాజు, కుసలవాడ ప్రెసిడెంట్ మహంతి శివాజీ,సనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి నారా చంద్రబాబు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్: నిరుద్యోగుల పట్ల ఆశాకిరణం, పేదలపాలిట పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొదటిరోజే మేనిపెస్టోలో చెప్పినట్లుగానే 5 హామీలపై సంతకాలు చేసి నిరుద్యోగ, పేదలు, మహిళల కళ్ళల్లో ఆనందం నింపారని అన్నారు. ఈ సందర్బంగా మాజీమంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ వార్డు టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో అధినేతకు పాలాభిషేకం చేసి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురష్కరించుకొని గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవకాశం ఉంటుందని అన్నారు. ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల కోసం 16,631 పోస్టులతో మొదటి సంతకం చేశారని, 4,000 ఫించన్ ఇచ్చేవిధంగా రెండవసంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్దరణ మూడవ సంతకం, ల్యాండ్ టైటిలింగ్ రద్దు నాల్గవ సంతకం, నైపుణ్యాభివృద్ధి మెరుగుకై ఐదవ సంతకం చేసి ఐదు కోట్ల ఆంధ్రులకు నూతన అధ్యాయంతో కూడిన పాలనకు శ్రీకారం చుట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం స్వేచ్ఛా స్వాతంత్ర్యం వచ్చినట్లుగా ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎటువంటి కక్ష సాధింపులు లేకుండా, ఎటువంటి వత్తిడులు లేకుండా స్వచ్ఛమైన పాలన అందిస్తామని చంద్రబాబు చెప్పడంతో అధినేత ఎలాంటి పాలన మనకు అందించబోతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మహిళలకు పూర్తిస్థాయి రక్షణ ఏర్పాటు చేసేవిధంగా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అధికారులకు పూర్తిస్థాయి బాధ్యతలు ఉంటాయని అందరం కలసి మంచి పాలనదిశగా అడుగులు వేయుటకు సహకరించాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేవిధంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవకాశం ఉందని, మెరుగైన సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తామని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కంటుబుక్త రామానాయుడు, జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్రకుమార్, సీనియర్ నాయకులు చురకల రమణ, బిజెపి నాయకులు కంటుబుక్త సునీత, టిడిపి నాయకులు గాదు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, సంకురుబుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, ఆవాల సూరిబాబు, గండిబోయిన పోలిరాజు, జలగడుగుల మురళి, గాదు ఆనంద్, మహేష్, రాజగిరి రమణ, కంచెర్ల కామేష్, కాసరపు ఎల్లాజీ, అల్లిపిల్లి సతీష్, శంకర్, కుప్పిల గురుమూర్తి, కుప్పిల దుర్గ, పిళ్ళా తాతారావు, వియ్యపు పోతురాజు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, వాసుపల్లి వంశీ, మట్టా దాసు, పీరుపిల్లి రాజు, చింతకాయల అశోక్, చింతపల్లి చరణ్, వాడమొదలు తవుడయ్య, నెక్కళ్ల వెంకటరావు, బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడికి.. పెద్దలు పనికి..



పాడేరు, జూన్ 17, మేజర్‌న్యూస్: 'నేను బడికి పోత' పిల్లలు బడిలో - పెద్దలు పనిలోబడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి, అనే కార్యక్రమాని కి అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రమ్మాజీ రావు శ్రీకారం చుట్టారు. బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, పాఠశాల పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రమ్మాజి రావు,సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. 6 నుండి 14 ఏళ్ల వయసు గల బాలలంతా నిర్బంధ ఉచిత పాఠశాల విద్య అభ్యసించాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. బడి బయట పిల్లలు అందరూ బడిలో ఉండాలని పాఠశాల విద్యాశాఖ ఈ బృహత్తరమైన కార్యక్రమ న్నీ శ్రీకారం చుట్టింది.ఈ నెల 13వ తేది నుండి జూలై 12వ తేది వరకు నెల రోజుల పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ ను జిల్లా వ్యాప్తంగా నిర్వహించ నున్నామన్నారు. జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారిగా చైర్మన్ గా, సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు (ఏపీసీ) మెంబర్ కన్వీనర్ గా కీపీఓ లేఖరాశాఖ డీసీ, ఐటీడీఏ పీఓ, ఐసీడీఎస్ పీ లైబ్రర్, సోషల్ బీసీ, మైనార్టీ వెల్ఫేర్ డీడీలు, ఎన్సీఎలిపీ డీడీ, మోప్మా సీడీ, దీవైఈఓ, ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ సభ్యులుగా ఉంటారు. మండల కమిటీ మండల విద్యాశాఖ అధికారి మెంబర్ కన్వీనర్, ఎం పీడివో చైర్మన్ గా తహసీల్దార్, ఐసీడీఎస్ సీడీపీఓ, సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, ఉర్దూ హెడ్మాస్టర్, కిజీ బీపీ స్పెషల్ ఆఫీసర్, డిఎల్ఎంటీలు సభ్యులుగా వ్యవహరించనున్నారు. గ్రామ కమిటీ పేరెంట్ కమిటీ చైర్మన్ గా ఉన్న వ్యక్తి గ్రామ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తారు. పాఠశాల హెచ్ ఎం మెంబర్ కన్వీనర్, పంచాయతీ కార్యదర్శి సీఆర్పీ- వేల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ వలంటీరు, అంగన్వాడి ఉద్యోగ సభ్యులుగా ఉంటారని పై కమిటీల యొక్క విధివిధానాలు మండల విద్యాశాఖ అధికారులను ముందుగా సూచనలు చెయ్యడం జరిగిందని అన్నారు. మండల కమిటీ, గ్రామ స్థాయిలో కమిటీలు ఇంటింటికీ వెళ్లి సర్వే చెయ్యవలసి ఉంటుందని,వారు చదువు యొక్క ముఖ్య ఉద్దేశ్యం నీ తెలియజేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ, మరియు మండల కమిటీ పాల్గొన్నారు., ఇది కాదని బడి ఈడు పిల్లలను ఎక్కడైనా పనిలో ఉంచినట్లయితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోబడతాయని బాల్యాన్ని హరించే హక్కు తల్లిదండ్రులకు కూడా లేదని బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉపాధ్యాయుల పైన సంబంధిత అధికారుల పైన ఉందని అన్నారు. బడిలో చేర్పించడం కోసం లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వారి దృష్టిలోకి వచ్చిన ప్రతి బిడ్డను పాఠశాలలో చేర్పించే కార్యక్రమంతీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజి రావు తెలియజేశారు.

## 53వ వార్డులో బక్రీద్ పండుగను జరుపుకున్న ముస్లిం సోదరులు



మర్రిపాలెం, జూన్ 17, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 53వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ ఈ అల్ ఖదీర్, మర్రిపాలెం మస్జిద్ ఈ అల్ ఫత ఆధ్వర్యంలో ఈద్ ఉల్ ఆజా (బక్రీద్) పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మస్జిద్ లలో పజర్ నమాజ్ ను ఆచరించిన ముస్లిం సోదరులు మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈద్గా వద్దకు చేరుకొని ఈద్ నమాజ్ ను ఆచరించారు. హఫీజ్ ( ముస్లిం మత గురువు) హఫ్రోజ్ తక్రీర్ పఠించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్ నమాజ్ ను ఆచరించిన ముస్లిం సోదరులు సమీప బరియల్ గ్రౌండ్ వద్దకు చేరుకొని పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ నాయకులు ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేశారు.

# భీమిలిలో ల్యాండ్ మాఫియాలు అగడాలు

### 30 సంవత్సరాల క్రితం అమ్మేసిన భూములు ఆక్రమణకు యత్నం



భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్: భీమిలిలో ల్యాండ్ మాఫియాలు రెచ్చిపోతున్నారు. 30 సంవత్సరాల క్రితం అమ్మేసిన భూములు ఆక్రమణకు యత్నం చేస్తున్నారు. 2015 అప్పటి తాహసిల్దార్ బి. టి. రామారావు లీల భూకొనుగోలుదారులు పాలిట శాపంగా మారింది. భీమిలి నేరళ్ల వలస కాలనీ సర్వే నెంబరు 2 లో 1975లో 1 ఎకరం 68 సెంట్స్ భూమిని రైతులు అమ్మకం చేశారు. అప్పటి నుంచి 2024 వరకు వరుసగా భూమి చేతులు మారుతూ ఐదు ఆరు రిజిస్ట్రేషన్ జరిగాయి. నేరళ్ళవలస భీమిలి జీవీఎంసీ పరిధిలో ఉండడంతో ఎకరం 68 సెంట్స్ 11మంది కొనుగోలు చేసి జీవీఎంసీ కి ఖాళీ స్థలం పన్ను చెల్లిస్తున్నారు. స్థలాలు ఎన్. ఎన్. ఆర్. బాలాజీ, రమాదేవి, ఎస్. ఎస్. రావు, నాగేంద్ర కుమార్, ఆరుగురు టీచర్స్, లెక్చరర్స్ పది నుంచి 30 సెంట్లు వరకు కొనుగోలు చేసి ప్రహరీ నిర్మించుకున్నారు. ఎకరం 68 సెంట్లు భూమి వాస్తవంగా ఉండగా భూముల యజమానులు వారసులు 3.85 ఎకరాలు రాయించి రిజిస్ట్రేషన్ చేశారు. 2015 లో భూములకు సంబంధించిన బర్ల పెంటయ్య అమ్మేసిన అప్పటి తహసిల్దార్ బి. టి. రామరావు ఆన్లైన్లో తిరిగి చూపించడంతో భూములు కొనుగోలుదారులు తమ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ చూపించి ఆందోళన చేయగా ఆన్లైన్లో నుంచి తప్పించారు. నేరళ్ళవలస సర్వే నెం. 2 లో పక్క రికార్డులతో జీవీఎంసీకి పన్ను చెల్లిస్తున్న భూములు తమ వంటూ ప్రభుత్వ ఉద్యోగి బర్ల అప్పలనాయుడు, రిటైర్డ్ ఉద్యోగి నమ్మి అప్పారావు, కోరాడ అప్పన్న భూముల వారసులమంటూ సర్వే నెం. 2 లో ఎకరం 68 సెంట్లు కు ఫెన్సింగ్ వేసే ప్రయత్నం భూములు కొనుగోలుదారులు తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పన్ను చెల్లింపు రసీదులు, భూమికి సంబంధించిన రికార్డులు చూపించగా, ఆక్రమణకు ప్రయత్నించేవారు ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించలేదు. కొని గోలు చేసిన భూముల్లోకి ల్యాండ్ మాఫియాలు ప్రవేశించి ఇబ్బంది పెట్టడంపై భీమిలిలోభూములు కొనుగోలుదారులు అవస్థలు పడుతున్నారు. పోలీసులు మాఫియాలపై చర్యలు తీసుకొని పక్షంలో భీమిలిలో భూములు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సిందే.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### హోం మంత్రి వంగలపూడి అనితకు తెలుగు శక్తి విజ్ఞప్తి



విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో బాధ్యతలను మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమే ఆయన సోమవారం.సర్క్యూట్ హౌస్ లో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా పోలీసు అధికారులు వైసీపీ నాయకుల పట్ల తొత్తుల మాదిరిగా వ్యవరించారన్నారు. వైసిపి ప్రభుత్వం అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటం చేసిన తన పై అప్పటి మంత్రి గుడివాడ అమర్ అనుచరులు ఫోన్ చేసి దుర్భాషలు ఆడడంతో పాటు చంపుతామని బెదిరించారన్నారు. మరోవైపు తను ఇంట్లో లేని సమయంలో పోలీసులు వచ్చి తమ తండ్రిని బెదిరించడంతో ఆసుపత్రి పాలయ్యారన్నారు. అంతేకాకుండా తన కారును కూడా గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ప్రస్తావించారు. ఈ ఘటనల పై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో అప్పటి హెూం శాఖ మంత్రి మేకతోటి సుచరిత కు ఫిర్యాదు చేశానన్నారు. ఈ నేపథ్యంలో నిందితుల పై అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆమె స్వయంగా లిఖితపూర్వకంగా విశాఖ పోలీస్ కమిషనర్ కు ఆదేశించారన్నారు. అయినప్పటికీ పోలీసుల నుంచి కనీస స్పందన కరువైందని వాపోయారు. అనేకసార్లు సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు మొరపెట్టుకున్నప్పటికీ కూడా ఆయన కూడా స్పందించలేదన్నారు. ఇదిలా ఉండగా వైసిపి హయంలో రాష్ట్ర వ్యాప్తంగా 34 వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారని .. ఈ విషయంపై పార్లమెంట్లో చర్చ జరిగిందని ప్రస్తావించారు. ఏది ఏమైనప్పటికీ వైసీపీ హయాంలో అధికారులు ముఖ్యంగా పోలీసులు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించారన్నారు. ఈ పరిస్థితులలో తక్షణమే పెండింగ్ లో ఉన్న కేసులను దర్యాప్తు చేయించి దోషులపైన, బాధ్యతారహిత అధికారుల పైన చర్యలు తీసుకోవాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు. డేరింగ్ అండ్ డాషింగ్ వ్యక్తిగా గుర్తింపు పొందిన మీ నేతృతంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తి అదుపులో ఉంటాయని ఆశిస్తున్నామని.. వంగలపూడి అనితను ఉద్దేశించి బి.వి.రామ్ అన్నారు.

## మంత్రి అనితను కలిసిన ఎస్సీ సెల్ నేతలు



ఆరిలోవ, జూన్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర హెూమ్ మంత్రిగా నియమితులైన వంగలపూడి అనితను గవర్నమెంట్ సర్కిట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేసిన విశాఖ పార్లమెంట్ ఎస్.సి. సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి జాన్, మీడియా కో-ఆర్డినేటర్ చిన్ని, అప్పారావు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుని కలిసినా అల్లూరి జిల్లా కలెక్టర్



పాడేరు, జూన్ 17, మేజర్‌న్యూస్: పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడుని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మహిళలచే అనఘాష్టమి వ్రతం

### హాజరైన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. జేష్ఠ మాసం సోమవారము ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ మండపంలో శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీ అనఘాష్టమి వ్రతం సామూహికంగా మహిళలచే వ్రతం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు



పరవాడ, జూన్ 17, మేజర్‌న్యూస్: ఫార్మా సిటీలో గల పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం అనకాపల్లి లో గల ఎంపీ కార్యాలయంలో సీఎం రమేష్ ను ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు కలసి ఎంపీగా గెలుపొందినందుకు తమ అభినందనలు తెలిపారు. ఫార్మా పరిశ్రమల తరఫున సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టే కార్యక్రమాలు, తమ పరిశ్రమల లో ప్రస్తుత పరిస్థితులు వంటి వాటిపై ఎంపీ సీఎం రమేష్ కు వివరించారు. ఫార్మా పరిశ్రమల తరఫున సామాజిక కార్యక్రమాలకు తామంతా ముందుంటామని ఎంపీ కు తెలిపారు. ఎంపీ రమేష్ ను కలిసిన వారిలో ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు లారస్ నుండి చావా నరసింహారావు, బొడే పూడి రామకృష్ణ, వసుధ ఫార్మా నుండి ప్రసాద్ రాజు, ఫార్మాజల్ (ఆక్సప్లోరా )నుండి ఎస్ అప్పారావు, విష్ణు కెమికల్స్ నుండి కమలాకర్, సినర్ ల్యాబ్స్ నుండి సుబ్బారావు, వర్ధత్ లైఫ్ సెన్సెస్ నుండి శివరాం ప్రసాద్, రక్షిత డ్రగ్స్ నుండి దొర తదితరులు ఉన్నారు.

## శతకం పట్టులో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి పెళ్లిరాట ఉత్సవం



అనకాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్: స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో సప్తమ వార్షికోత్సవం సందర్భంగా బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 17, 18, 19 తేదీల్లో ఘనంగా జరుగుతాయని ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ తెలియజేశారు. దుర్గా మల్లేశ్వర స్వామి వారి పెల్లిరాట ఉత్సవం ఆలయ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి పెళ్లి రాటలు వేశారు. అమ్మవారి పెళ్ళిరాట పూజలో పొలమరశెట్టి వెంకటప్పారావు వాణి, బుద్ద సంతోష్ హేమ, పొలిమేర శ్రీను జయ దంపతులు కూర్చొని ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతులు అకౌంట్లోకి నగదు బదిలీ

**-మండల వ్యవసాయశాఖ అధికారి విజయభారతి**

**-కేంద్ర ప్రభుత్వం 17వ విడత పెట్టుబడి సాయం అందజేత**



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ చేయడానికి సంబంధించి 17వ విడత పెట్టుబడి సహాయమును మంగళవారము రైతులు ఖాతాల్లోకి జమ చేయనున్నా రు మీ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తర ప్రదేశ్ పర్యటన లో భాగము గా వారణాసిలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సహాయ మును బదిలీ చేయనున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రతి సంవత్స రం మూడు విడతల్లో రైతులకు ఆరువేల రూపాయల ను పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఈ నేపథ్యంలో మండలానికి సంబం ధించి దాదాపు ఎనిమిది వేల మంది రైతులకు పెట్టుబడి సహాయం జమకానం దుని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు.

## సంక్షేమ అభివృద్ధి అందించాలన్నదే ఈ ప్రభుత్వం

**కిమిడి రామ్ మల్లిక నాయుడు**



**గుర్ల, జూన్ 17, మేజర్‌న్యూస్:** సోమవారం గుర్ల మండల ఆర్బికె కేంద్రం వద్ద వ్యవసాయ రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు నిరుపేదలకు సంక్షేమ అందించడంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కూడాసర వేగంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడుగా నీడగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ కార్యక్రమం తో పాటు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు నిరంతరం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ప్రతి గ్రామానికి సరిపడి విత్తనాలను అందించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు అదే విధంగా ఎంపీపీ పొట్నూరు ప్రమీల సన్యాసినాయుడు వైస్ ఎంపీపీ తిరుపతిరావు తో పాటు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు సిహెచ్ మహేశ్వర రావు చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీనివాసరావు మండల అప్పలనాయుడు నారాయణరావు అప్పలనాయుడు సూర్యనారాయణ తోపాటు వివిధ గ్రామాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

**మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరీశ్వరరావు**



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి అంద రము కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొండూరు గౌరీశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలోని శ్రీగోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవముకు హాజరైన సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కిరణంపల్లి తిరుపతి రావు, చింతాడ తవిటాచారితో కలిసి సోమవారం మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిదిలోని ఆయా మండలాల్లోని విశ్వబ్రాహ్మణ సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లోని విశ్వబ్రాహ్మణుల సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తె పరిష్కరిం చేందుకు చర్యలు చేపడతా మన్నారు. ఈకార్యక్రమంలో అజ్జరాపు కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి



**విజయనగరం టౌన్, జూన్ 17, మేజర్‌న్యూస్:** విద్య ద్వారానే సమాజాభివృద్ధీ సాధ్యం అవుతుందని జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ సీఈఓ బొడ్డేటి రాం గోపాల్,జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జిబిపిఎన్వి లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. నగరంలో శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంతపేట గవర వీధిలో గల ఆ సంఘ కార్యాలయంలో గౌరీ బిడ్డలకు అభినందన సత్కార సభను నిర్వహించారు. ఈ సంవత్సరం టెన్త్, ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు బంగారు పతకాలతో ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే మంచి విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు.గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ మాట్లాడుతూ సంఘం పరిధిలో ఉండే పిల్లలు అందరూ వారానికి ఒక్క రోజు కలిసే విధంగా సంఘ పరంగా చదువుకుంటున్న పిల్లలకు ఏర్పాటు చేస్తామని అన్నారు.దీని ద్వారా విద్యార్థుల్లో నలుగురితో కలిసి ఎలా మెలగాలో అలవాటు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ముఖ్య నాయకులు కాళ్ళ నాగభూషణరావు,గౌరీ మహిళా సంఘం అధ్యక్షురాలు కనిశెట్టి అమ్మాని,సంఘ ముఖ్య నాయకులు కనిశెట్టి సుధాకర్, మొల్లేటి చిన్నారావు నాయుడు, ఆదారి నగేష్,వెంకట రమణ,మళ్ల రమేష్, కేసివిహెచ్ఎ నాయుడు పాల్గొన్నారు.

## నిత్య భజన సంకీర్తనలో 'రావుపల్లి' భజన బృందంకు అవకాశం

**-సింహాచలం దేవస్థానంలో 365 రోజులు నిత్య భజన సంకీర్తన -సూర్యంపంతులు, మహేష్ ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం**

**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** సింహాచలం శ్రీవరహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన ములో జరుగుతున్న నిత్య భజన సంకీర్తన కార్యక్రమంలో భాగంగా రావుపల్లి గ్రామానికి చెందిన శ్రీఉమారామలింగేశ్వర స్వామి భజన బృందంకు సోమవారం నిత్య భజన సంకీర్తన కార్యక్రమంలో భజన చేసే అవకాశం దక్కింది. ఈమేరకు సింహాచలం శ్రీవరహాలక్ష్మినృసింహ స్వామి దేవస్థానంలో 365 రోజులు నిత్య భజన సంకీర్తన కార్యక్రమానికి హిందూ ధర్మ ప్రచార సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని రావుపల్లి గ్రామానికి చెందిన శ్రీఉమా రామలింగేశ్వరస్వామి భజన బృందం సభ్యులకు విశాఖపట్నంకు చెందిన మారుతిరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భజనచేసే అవకాశం దక్కింది. శ్రీఉమారామలింగే శ్వరస్వామి భజన మండలి సభ్యులు బంకుపల్లి సూర్యనారా యణశర్మ (సూర్యం పంతులు) మర్రాపు మహేశ్వరరావు (మహేష్) ల ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించారు. ఈకార్యక్రమంలో భజన




బృందం సభ్యులు చింతాడ రుద్రకోటేశ్వరరావు, రమేష్, శంకర్రావు , సింహాచలం, శ్రీను వాసరావు, బలరాంనాయుడు, శివున్నాయుడు, నరేష్, తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**-గొట్టివలసలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**

**-అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో శ్రీగోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవమును సోమవా రం ఘనంగా నిర్వహించారు. శ్రీగోవింద మాంబసమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా శ్రీగోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు అయిన అజ్జరాపు గణపతిరావు, అజ్జరాపు కాశీవిశ్వేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో కార్య క్రమాలు నిర్వహించారు. వార్షికోత్స వం సందర్భంగా భక్తులకు అన్నసమారాధన కార్యక్రమంను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద మును స్వీకరించారు. ఈకార్య క్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొండూరు గౌరీశ్వర రావు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కిర్నంపల్లి తిరుపతి రావు, బుక్కూరు బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు**

**-గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలి**

**-వైద్య సిబ్బందికి సూచించిన డాక్టర్ జగన్ మోహన్ రావు**

**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఒ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు అన్నారు. కొమరాడ మండలం చంద్రంపేట, మార్కొండపుట్టి, గ్రామాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భముగా గ్రామాల్లో ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాలు ఏమేరకు చేపడుతున్నారో పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో దోమలు, లార్వా, వృద్ధి, చెందే ప్రదేశాలను సకాలంలో గుర్తించి, నివారణ చర్య లు చేపడుతున్నది, లేనిది, గ్రామాల్లో జ్వరాలు ఏమైనా ఉన్నాయా తదితర వివరాలపై ఆరా తీశారు. జూన్1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసో త్సవం సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రబలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరునిల్వ లేకుండా జాగ్రత్త



పడాలన్నారు. ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి, చిప్పలు, మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగు తాయని ఈమేరకు వాటిని తొలగించాలన్నారు. ప్రతీ రోజూ డ్రైడే పాటించాల న్నారు. ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపటి జ్వరాలకు సకాలంలో గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయంతో అభివృద్ధికి బాటలు

**ఎంపీ సీఎం రమేష్**



**చోడవరం, జూన్ 17, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బిజెపి, టిడిపి, జనసేన కూటమి అఖండ విజయం సాధించడంతో అభివృద్ధికి బాటలు పడ్డాయని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అన్నారు. పట్టణంలోని శివాలయం వీధిలో బిజెపి టిడిపి జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులకు ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ రావడంతో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిందని, దీంతో అభివృద్ధికి మరింత సుగమము ఏర్పడిందన్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ ఢిల్లీ స్థాయిలో మంచి పలుకుబడి ఉన్నటువంటి వ్యక్తి మాకు పార్లమెంట్ సభ్యుడిగా దొరకడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మన ఎంపీ సీఎం రమేష్ ద్వారా పరిశ్రమలు తీసుకువచ్చి మన ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ సీఎం రమేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం విజయరామరాజుపేటలో కూలిపోయిన వంతెన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, జనసేన నాయకులు పి వి ఎస్ ఎన్ రాజు,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కని శెట్టి మత్సరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి రొంగలి పోతన్న రాజీనామా



**విజయనగరం టౌన్, జూన్ 17, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సీనియర్ రాజకీయ నాయకులు రొంగలి పోతన్న సోమవారం ప్రకటించారు. ఈ మేరకు పోతన్న తన రాజీనామా లేఖను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు పంపినట్లు చెప్పారు. తన రాజకీయ గురువు అయిన పెనుమత్స సాంబశివరాజు నేతృత్వంలో 1971 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వాన్ని పొందిన నాటి నుండి నేటి వరకు సుమారు ఐదున్నర దశాబ్దాలకు పైగా రాజకీయ ప్రయాణం కొనసాగించిన ఆయన వ్యక్తిగత కారణాల వలన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం, ఎస్సీ సెల్, అనుబంధ సంఘాలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 2014కు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సేవలు అందించారు. ఎంతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన పోతన్నకు

కనీసం ద్విచక్ర వాహనమైన లేకుండా కాలినడకనే పార్టీ కార్యకలాపాలలో పాల్గొనేవారు. నిరాడంబరుడు, మృదుస్వభావి, కలుపుగోరు వ్యక్తిగా పేరుపొందిన రొంగలి పోతన్న ఏనాడు పదవులను ఆశించలేదు. జిల్లాలో రాజకీయ ఉద్దండులైన సాంబశివరాజు నుంచి బొత్స సత్యనారాయణ, మజ్జి శ్రీనివాస్ రావుల సహచర్యంలో పనిచేసిన ఆయన ఏనాడు సంపాదనపరంగా, రాజకీయపరంగా ఎదుగుదలను కోరుకోకుండా నిరాడంబరమైన వ్యక్తిగా జిల్లా ప్రజలందరికీ సుపరిచితుడు.

## గురుకులంలో పని చేస్తున్న గెస్ట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి కిడారి వినతిపత్రం

**పాడేరు, జూన్ 17, మేజర్‌న్యూస్:** గురుకులంలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్స్, లెక్సరర్స్ యొక్క సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరుతూ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ స్పందిస్తూ గత 10 సంవత్సరాల పై బడి గురుకులంలో గెస్ట్ ఉపాధ్యాయులు,లెక్చరర్స్ గా పని చేస్తున్నాగత ప్రభుత్వంలో వారి సమస్యలు పరిష్కరించాలేదనిఆయన5 ఆవేదన వ్యక్తం చేసారు. గెస్ట్ ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళి గెస్ట్ ఉపాధ్యాయుల,లెక్చరర్స్ సమస్యలు తప్ప కుండ పరిష్కరించేందుకు కృషి చేస్తాన్నాని శ్రావణ్ కుమార్ వారికి భరోసా ఇచ్చారు.



## పశువులకు గొంతువాపు వ్యాధి నిరోధక టీకాలు

**-ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్**

**-సీతారాంపురం గ్రామంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు**



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉల్లిభద్ర రైతు భరోసా కేంద్రం పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సోమవారం పశువులకు గొంతువాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా పశు వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈమేరకు ఉల్లిభద్ర రైతు భరోసా కేంద్రం పశువైద్య సిబ్బంది నిమ్మల శశికళ ఆధ్వ ర్యంలో గొంతువాపు వ్యాధి నివారణకు సంబంధించిన టీకాలను పశువులకు వేశారు. అనంతరం మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పశువుల్లో వచ్చే గొంతువాపు వ్యాధి నివారణకు విధిగా రైతులు టీకాలను వేయించాలని పేర్కొ న్నారు. అదేవిధంగా ఆరోగ్యంగా బలంగా ఉండే పశువుల్లో ఈవ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. తొలకరి చినుకులు పడిన అనంతరం ఉష్ణ ప్రాంతాలు, తేమగా ఉండే ప్రాంతాల్లో ఉన్న పశువులకు ఈవ్యాధి సోకుతుందని తెలిపారు. కలుషిత మైన ఆహారము తినడం వల్ల మరియు కలుషిత నీరు తాగడంవల్ల ఈవ్యాధి పశువులకు ఆశిస్తుందని చెప్పారు. మూగ జీవాలకు ఎటువంటి వ్యాధులు ప్రబలి న పశు వైద్య కేంద్రాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో మందులు అందు బాటులో ఉన్నా యన్నారు. రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని కోరారు.

## రావుపల్లి భజన బృందం సభ్యులకు ఘన సన్మానం

**-ఘనంగా సన్మానించిన దేవస్థానం అధికారులు**

**-భజన బృందం సభ్యులు సూర్యంపంతులు తదితరులకు సన్మానం**




**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామానికి చెందిన శ్రీఉమా రామలింగేశ్వర స్వామి భజన బృందం సభ్యులకు శ్రీ వరహాలక్ష్మీన్న సింహస్వామి సింహాచలం దేవస్థానం అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. శ్రీవరహాలక్ష్మీనృసింహ స్వామి సింహాచలం దేవస్థాన ములో నిర్వహిస్తున్న 365 రోజులు నిత్య భజన సంకీర్తన కార్యక్రమంలో భాగంగా రావుపల్లి గ్రామానికి చెందిన శ్రీఉమారామలింగే శ్వరస్వామి భజన బృందం సభ్యులు సోమవారం భజన గీతాలు ఆలపించారు. ఈ నేపథ్యంలో భజన బృందం సభ్యులు బంకుపల్లి సూర్య నారాయణశర్మ (సూర్యం పంతులు) తదితరులకు దేవస్థానం అధి కారులు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భజన బృందం సభ్యులకు దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదమును అందజేశారు. ఈకార్యక్రమంలో భజన బృందం సభ్యులు బొంతాడ మహేశ్వరరావు (మహేష్), చింతాడ రుద్రకోటేశ్వర రావు, బలరాంనాయుడు , శివున్నాయుడు, శ్రీనివాసరావు, సింహాచలం, శంకర్రావు, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై నేపాల్ యువకుడు మృతి

**కేసు నమోదు చేసిన కే కోటపాడు పోలీసులు**



**కే కోటపాడు, జూన్ 17, మేజర్‌న్యూస్:** కే కోటపాడు మండలంలోని కింతాడ గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై నేపాల్ కు చెందిన యువకుడు మృతి చెందిన సంఘటన ఇక్కడ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కింతాడ గ్రామంలో కవనంట్ ఇంటర్నేషనల్ బైబిల్ కాలేజీ గత 5 ఏళ్లుగా నడుస్తోంది. నేపాల్ కు చెందిన జీవన్ స్వరాజి మొగల్ (25) ఈ కాలేజీలోనే బైబిల్ ట్రైనింగు తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు వాష్ రూమ్ లోకి వెళ్ళడానికి, మోటారు ఆన్ చేద్దామని వెళ్ళగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయాడు.ఆ వెంటనే బైబిల్ కాలేజీ సిబ్బంది కె.కోటపాడు లోని 50 పడకల ఆసుపత్రికి తీసుకురాగా, డాక్టర్లు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెంటనే కే.కోటపాడు పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇప్పీ తాజా ప్రచారం ఇప్పీ

**టాస్‌ని ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్**



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం 'ఇప్పీ టాస్' గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్, పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్, పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు – రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారం తో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు.జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించా రన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

# నేడు ఎమ్మెల్యే చేతుల మీదగా వరి విత్తనాలు



పూసపాటిరేగ, : ప్రభుత్వ రాయితీపై అందించే వరి విత్తనాల సరఫరాను ఎమ్మెల్యే లోకం మాధవి చేతుల మీదుగా అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనుండడంతో మండల అధికార సిబ్బంది నూతన ఎమ్మెల్యే అయిన లోకం మాధవిని సాదరంగా ఆహ్వానించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మండలానికి తొలిసారిగా వస్తున్న ఎమ్మెల్యే లోకం మాధవినికి ఘనస్వాగతం పలికేందుకు ఇటు జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు అటు తెదేపాకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా సమయాతం అవుతున్నారు.

# తెర్లాంలో భారీ వర్షం రైతుల్లో హర్షాతిరేకాలు



తెర్లాం, జూన్ 17, మేజర్‌న్యూస్: నైరుతి పవనాలు ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.సోమవారం ఉదయాన్నే కురిసిన భారీ వర్షం వలన పంట పొలాలు చెరువులు జలమయ్యాయి. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక రైతులు విలవిల లాడుతున్న సమయంలో భారీవర్షం కురిసింది. మొక్క జొన్న వరి విత్తనాలు వేసేందుకు అనువుగా వర్షం కురియడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటికే రైతులు పలు గ్రామాల కు వెళ్లి విత్తన సేకరణ చేసుకున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్కొక్క బస్తా సరఫరా చేసే విత్నాలకోసం ఎదురు చూడ కుండా ప్రైవేటు వర్తకులు దగ్గరకు వెళ్లి వారికి సరిపడు విత్తనాలు కొనుగోలు చేసుకోవడం విశేషం. ఎలాగైతే నేమి విత్తనాల సేకరణలో రైతులు ముమ్మరంగా ఉన్నారనేది వాస్తవం.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకున్న కురుపాం ముస్లిం సోదరులు



కురుపాం, జూన్ 17, మేజర్‌న్యూస్: స్థానిక శివన్నపేట జామియా మసీదులో బక్రీద్ పండుగ సందర్భంగా ఇమామ్ (మత గురువు) సర్దార్ ఆలం ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా బక్రీద్ పండుగ అల్ల ఆజ్ఞ మేరకు తన కన్న కొడుకునే త్యాగం చేయటానికి సిద్ధమైన దైవ దూత మొహమ్మద్ ప్రవక్త యొక్క త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారు , త్యాగం, దానం, సోదర భావం మరియు భక్తి ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, ఈ సందర్భంగా నమాజ్ అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఈ ప్రత్యేక ప్రార్థనలో కురుపాం తో పాటు చిన్న మేరంగి మరియు పురం నుంచి కూడా ముస్లిం లు ప్రార్థనలో పాల్గొన్నారు.

# విద్యా సదస్సు కు హాజరు కావాలి

రేగిడి, జూన్ 17, మేజర్‌న్యూస్: బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న మండల స్థాయి విద్యా సదస్సు –ప్రవర్తన కార్య అనే కార్యక్రమానికి ఎస్ఎంసి సభ్యులు, సచివాలయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ లు,సిఆర్ఎంటి లు,ఐఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లు,కెజిబివీ సిఆర్టిలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు హాజరుకావాలని ఎంఇఓ లు ఎంవి ప్రసాదరావు, బొత్స ఎరకయ్యలు తెలిపారు.మధ్యాహ్నం 3గంటలకు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పలుగు పట్టి ఉపాధి పని చేసిన ఏపీవో




మెలియాపుట్టి, జూన్ 17, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండల కేంద్రంలోని కోనేరు చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఉపాధి ఏపీఓ రవి పరిశీలించారు. కొలతల ప్రకారమే పనులు చేయాలని తద్వారా నిర్దిష్ట వేతనం లభిస్తుందని వేతనదారులతో అన్నారు. కాసేపు పలుగు పట్టుకొని పనిచేశారు. చల్లని సమయాలలో ఉపాధి వేతన దారులు పనులు చేయాలన్నారు. వేతన దారులు సమయపాలన పాటించాలన్నారు. కొలతల ప్రకారం ఉపాధి పనులు చేస్తే గరిష్ట వేతనం లభిస్తుంది అన్నారు. ఆయనతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, దల్లి సుమలత రెడ్డి, సుధీర్ ఉన్నారు.

# కేంద్రమంత్రి, రాష్ట్రమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్: విశాఖపట్నం విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ మాత్యులు కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడు నిమర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్లలలిత కుమారి



లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: సీతారాంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తూర్పాటి అప్పలరాజుకి గత పది రోజుల క్రితం ఆక్సిడెంట్ వలన కాలికి గాయం అవడముతో విషయం తెలుసుకున్నశృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కుమారి కార్యకర్తని సోమవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి 5000/– ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అలాగే ఎల్ కోట మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాద్ రాజేష్ 3000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జి ఎస్ నాయుడు,వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, దోకుల అచ్చెం నాయుడు,ఇందుకూరి శ్రీను రాజు మరియు ఎల్ కోట మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే కోళ్ల దంపతులు



లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలానికి మంత్రిగా మొదటి సారి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ కి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాఫ్ దంపతులు ఘన స్వాగతం పలికారు క సోమవారం ఉదయం మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు లక్కవరపుకోట మండల కేంద్రంలో గల శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నివాసానికి రావడం జరిగింది. వారికి పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్ మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు.పాల్గొని మంత్రి తో సమావేశమయ్యారు అలాగే కొత్తవలస జిందాల్ కంపెనీ కార్మికులు అక్రమ లాకౌట్ ని ఎత్తివేసేలా చూడాలని మంత్రి గారికి వినతిపత్రం ద్వారా కోరడము జరిగింది. అనంతరం లలిత కుమారి ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొని ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగింది వయసులో చిన్న వాడినైనా మంత్రిగా చంద్రబాబు నాయుడు అవకాశమిచ్చారని జిల్లాలో అందరిని కలుపుకొని పని చేస్తానని జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భయాన్ని వీడి స్వేచ్ఛగా కసితో ఓటు వేశారని అందులో భాగంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న తొమ్మిదికి తొమ్మిది సీట్లని మంచి మెజారిటీతో గెలిపించారని మహిళలు యువత మేధావులు ఇలా అన్ని వర్గాలు కూటమికి పట్టం కట్టారన్నారు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు తనకు గ్రామీణ పేదరిక నిర్మూలన చిన్నతరహా పరిశ్రమల శాఖ యిచ్చారని ఈ బాధ్యతగా ద్వారా గ్రామీణ ప్రజలకు మంచి చేయడానికి కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంంలో ఎస్.కోట మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు మరియు ఐదు మండలాల తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ఉద్యోగ ఎంపికల్లో సత్తాచాటిన బెహరా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు



లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలం లోని కొట్యాడ గ్రామం లో గల బెహరా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు 2023-24 ఆర్థిక సంవత్సరం లో కేంద్రప్రభుత్వం అద్వర్యం లో నిర్వహించే అగ్నివీర్ డిఫెన్స్ ఉద్యోగాల్లో సత్తాచాటారు కొట్యాడ కాలేజీ నుంచి 21 మంధీ విద్యార్థులు ఒక విద్యార్థినీ మొత్తంగా 22 మంది అగ్నివీర్ ఉద్యో గాలకు ఎంపిక అయినట్లు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బెహరా విజయ తెలిపారు డిఫెన్స్ అకాడమి కాలేజీ స్థాపించిన అతి తక్కువ సమయం లోనే మంచి వుత్తీర్ణత సాధించడం తో పాటు ఉద్యోగాలలో కూడా విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థుల్ని ఆమె అభినందించారు అలాగే విద్యార్థుల ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు బెహరా ఎడ్యుకేషనల్ సొసైటీ కొట్యాడ క్యాంపస్ లో ఐ టి ఐ ఇంజనీరింగ్ డిప్లమొ బి ఎస్ సి నర్సింగ్ వెటర్నరీ డిప్లమో తదితర కోర్సులు నిర్వహిస్తున్నామని నిపుణులైన వుపాధ్యాయుల ద్వారా వున్నత ప్రమాణాలతో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా అన్నీ సదుపాయాలతో విశాలమైన తరగతి గదులు లాబ్స్ తో విద్యార్థులకు మంచి విద్యను కొట్యాడ క్యాంపస్ ద్వారా అందిస్తున్నామని ఆమె తెలిపారు కొట్యాడ క్యాంపస్ లో ఏపీ లోని పట్టన మరియు గ్రానీణ ప్రాంత విద్యార్థులతో పాటు ప్రక్క రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని ఆమె తెలిపారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి అన్ని తరగతులకు అడ్మిషన్స్ జరుగుతూన్నాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో యహమాన్య ప్రతినిధులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండగ




లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలం లో సోమవారం బక్రీద్ పండగను ముస్లిం లు ఘనంగా జరుపుకున్నారు అన్ని మసీదులలో సమావేశం అయ్యి తమ ఇష్ట దైవం అయినా ఆ ల్లాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఎల్ కోట మండల కేంద్రం లో గల మక్కా మసీదు లో ఎస్ కె అబ్దుల్లా బై అద్వర్యం లో మండలం లోని అన్ని గ్రామాల ముస్లిమ్స్ పాల్గొని ప్రార్థనలు చేసారు చిన్న పెద్ద నూతన వస్త్రాలు ధరించి మసీదుకు వచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా అల్లా గొప్పదనాన్ని కురాన్ యొక్క విశిష్టతను ఇమామ్ వివరించారు బక్రీద్ ఎందుకు జరుపుకుంటారు అనే విషయాని తెలిపారు ఈ కార్యక్రమం లో మక్కా మసీదు ప్రెసిడెంట్ దర్గా మదీనా మాజీ దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ మదీనా జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎస్ కె ఫిరోజ్ తదితరులు పాల్గొనగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇతర పార్టీ నాయకులూ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన వంగర జనసేన నాయకుడు

వంగర, జూన్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను వంగర మండలం, ఎం.సీతారాంపురం నకు చెందిన జనసేన నాయకుడు శ్రావణ్ కుమార్ కలిశారు. మనోహర్ మంత్రి పదవి చేపట్టిన తదుపరి ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన్ని కలిసిన శ్రావణ్‌కుమార్ వంగర మండల అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మనోహర్ జూన్ 2011లో స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అతను 2004 మరియు 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా తెనాలిలో,2024లోతెనాలి నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ప్రస్తుతం నాదెండ్ల మనోహర్ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు.


# గురుకులం గెస్ట్ టీచర్స్

## లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలి



అరకులోయ, జూన్ 17, మేజర్‌న్యూస్: తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురుకులం గెస్ట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ మాజీ మంత్రి, అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కిడారి. శ్రావణ్ కుమార్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ మంత్రి దృష్టికి గెస్ట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ తీసుకుని వెళ్లి ఇబ్బందులు తొలగించాలని స్వయంగా కోరారు. ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ (సొసైటీ)లో గత పది సంవత్సరాలకు పైబడి పని చేస్తున్న తాము అనేక సమస్యలతో సతమతమవుతున్నట్టు వినతి పత్రంలో గెస్ట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురుకులం గెస్ట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాజీమంత్రి, అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కిడారి. శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు.


# పాధి కూలీల వేతన బకాయలు చెల్లించండి



కొత్తూరు, జూన్ 17, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ కూలీల వేతన బకాయలు వెంటనే చెల్లించాలని ఏ పివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కూలీలకు గత ఐదు నెలలుగా చెల్లించాల్సిన వేతన బకాయలు తక్షణమే చెల్లించాలని ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు. వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూలీలకు సర్వరమే వేతనాలు చెల్లించిండానికి ప్రజక్ట్ డైరక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


# బి.యన్ రోడ్డులో కూలిన బ్రిడ్జిని పరిశీలించిన

## ఎంపీ సీఎం రమేష్



బుచ్చయ్యపేట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలంలో విజయరామరాజుపేట దగ్గర బి.యన్ రోడ్ లో కూలిన బ్రిడ్జి ను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు పరిశీలించారు. అనంతరం వీరు మాట్లాడుతూ ఈ బ్రిడ్జికి సంబంధించిన పనులు తక్షణం ప్రారంభించే విధంగా ప్రణాళిక తయారు చేస్తున్నామని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, రావికమతం మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న కొండ నాయుడు, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కొండపల్లి దృష్టికి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు



లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్రము లో వున్న అన్ని విద్యుత్ సామెతల్లో ట్రాన్స్కో జెన్కో డిస్కామ్ లలో ఎన్నో ఏళ్ళు గా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న 23000 మంది కార్మికుల సమస్యల్ని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు దృష్టికి సోమవారం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ డివిజన్ ప్రెసిడెంట్ సత్యన్నారాయణ లు తీసుకు వెళ్లి ఫైల్ రూపం లో అందజేసినట్లు జిల్లా అధ్యక్షులు బి గోవింద రావు తెలిపారు గత ప్రభుత్వము లో పూర్తిగా విద్యుత్ కార్మికుల్ని మోసం చేసారని 2014 లోపు పని చేసే కార్మికుల్ని అన్ని శాఖలలో రెగ్యులర్ చేసి అత్యంత ప్రమాద కర మైన పరిస్థితి కలిగిన శాఖలో పని చేస్తున్న విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయలేదని అలాగే టీడీపీ ప్రభుత్వము లో చంద్రబాబు సీఎం గా పెంచిన జీతం కంటే అతి తక్కువ జీతము పెంచారని ఇంకా మమ్మల్ని కాంట్రాక్టర్ లు దోచుకు తినే విదంగానే ఉంచారని మాకు ఎటువంటి న్యాయము చేయలేదని మా సమస్యను సి ఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లాలని మంత్రికి విన్నవించినట్లు తెలిపారు.

# పికప్ వేన్ బోల్తా పలువురికి గాయాలు



సీతంపేట, జూన్ 17, మేజర్‌న్యూస్: సోమవారం తే. 17.06.2024 దిన ఉదయం సుమారు 04.00 గంటల సమయంలో సీతంపేట మండలం పాంద్ర, కింద్రువాడ గ్రామాలకి చెందిన సుమారు 24 మంది సీతంపేట సంతకు వెళ్లామనే ఉద్దేశ్యంతో పాంద్ర గ్రామానికి చెందిన సవర జాన్ అనే అతని యొక్క మినీ వేన్ నెం. %ూా-30ూ%-3635 లో వస్తుండగా గెడ్డగూడ నుండి మెట్టుగూడ గ్రామానికి మధ్యలో గల సిమెంట్ రోడ్డులో నిటారుగా ఉన్న దిగుడు వద్దకు వచ్చేసరికి మినీ వేన్ ను నడుపుతున్న వ్యక్తీ తన వాహనం మీద నియంత్రణ కోల్పోవడంతో మినీ వేన్ రోడ్డు ప్రక్కన పడిపోవడం తో, ఏడుగురికి తీవ్ర గాయాలయినట్లు, తొమ్మిది మందికి చిన్న గాయాలయినట్లు, డ్రైవర్ తో పాటు తొమ్మిది మందికి గాయాలు తగలనట్లు, తీవ్ర గాయాలైన వారికి సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరెంట్ శ్రీను ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స జరిపి తీవ్ర గాయాలు శ్రీకాకుళం బలగ ఆసుపత్రికి రిఫెర్ చేయగా, సవర లుకే ఏ లుక్కో, పాంద్ర గ్రామం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు, ఏ ఎస్ ఐ సంజీవు గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుఎ ఎస్ఐ జగదీష్ నాయుడు తెలిపారు వీరిని టీడీపీ తోటపల్లి మాజీ చైర్మన్ ఎన్ పాండురంగారావు, మండల టీడీపీ అధ్యక్షులు ఎస్ మొఖలింగం, ప్రభుకుమార్ తదితరులు టీడీపీ నాయకులు పరామర్శించారు.

# యంపి కలిశెట్టి ని కలసిన బిజెపి నేత సిరిపురం



కొత్తూరు, జూన్ 17, మేజర్‌న్యూస్: విశాఖపట్నం విమానాశ్రయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడును ప్రముఖ విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ నాయకుడు సిరిపురం తెజేశ్వరరావు, ఆయన అనుచరులతో మర్యాద పూర్వకంగా కలసి అభినదనలు తెలియ జేశారు. సామాన్యమైన వ్యక్తిని పార్లమెంట్ సభ్యునిగా గెలిపించిన ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించాలని సిరిపురం అభిందించారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కడుబండి



లక్కవరపుకోట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలంలోని దాసుల్లపాలెం గ్రామంలో ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్సిపి కార్యకర్త కుంచంగి అప్పారావు గారు 11 రోజుల కిందట చనిపోవడం జరిగింది, సోమవారం కుటుంబ సభ్యులు పెద్ద ఖర్మ కార్యక్రమము నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొని అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి అతని ఆత్మ శాంతి చేకూరాలని ఈరోజు నివాళులు అర్పించి కుటుంబాకి 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీపీ శ గేదెలశ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ముమ్మన ప్రసాద్ , కృష్ణ , జగదీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరుణుడు కరుణతో ఖరీఫ్ దుక్కులు



వంగర, జూన్ 17, మేజర్‌న్యూస్: మృగశిర కార్య రావటం,రుతుపవనాలు రాష్ట్రం ప్రవేశించటం తో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైతులు ఖరీఫ్ దుక్కులు గ్రామాల్లో జోరుగా ప్రారంబించారు. వర్షాలకు పొలాల్లో గల కుంటల్లో నీరు చేరడంతో ఒకవైపు నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు.మరోవైపు పంటపొలాలు మొత్తం ట్రాక్టర్లతో ఖరీఫ్‌కు అవసరమైన దుక్కులు జోరుగా సాగుతున్నాయి. ఆర్బికెల ద్వారా రైతులకు రాయితీపై విత్తనాలను ప్రభుత్వం సమకూర్చటంతో విత్తనాల కోసం రైతులు ఆర్బికేల వద్దకు వెళ్లి విత్తనాలు తెచ్చు కుంటున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు పంపిణీ చేసేందుకు వరి విత్తనాలను (అపరాలు, చోడి, వేరుశనగ, వరి) రాయితీపై ఆర్బికెల వద్ద రైతులకు అందించేందుకు సిద్ధం చేశామని వ్యవసాయాధికారి కన్నబాబు చెప్పారు. మండలంలో రైతులకు రాయితీపై సరఫరా చేస్తు న్నట్టు తెలిపారు. రాబోయే ఖరీఫ్‌లో సుమారుగా 13వేల ఎకరాల్లో సాగుకు సిద్ధం కాగా, ఇందుకు అవసరమైన వరివిత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మండలంలో వంగర, ఎం.సీతారాంపురం, మద్దువల, తలగాం, రాజులగుమ్మడ, వీవీ అర్పేట, కొప్పరవలస, కొండచాకరాపల్లి, కొప్పర, మద్దు వలస, బాగింపేట, శ్రీహరిపురం, అరసాద, మరువాడ, కొనంగిపాడు, తదితర19 అర్ బీకే కేంద్రాలు వద్ద విత్తనాలు సిద్ధం చేశారు. వ్యవసాయసహాయకులు విత్తనాలకు అవసరమైన రైతులను గుర్తించినట్టు తెలిపారు. ఈ ఏడాది 1064, 1121, సోనామసూరి సాంబ మసూరి రకాల విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. భూమిలో సారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట, జీలుగు, కట్టె విత్తనాలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధం వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు ఇంకనూ ఏ సమస్యలున్న వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని తెలిపారు.

# జీవో నెంబర్ 117 ని రద్దు చేయాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ



బుచ్చయ్యపేట, జూన్ 17, మేజర్‌న్యూస్: మండలంలో వడ్డాది గ్రామంలో సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ, ఏ పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బి వెంకటపతి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరా త్రినాథ్, కార్యదర్శి కొటాన శ్రీనివాస్ పలు సమస్యలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ని రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ చేసిన ఉపాధ్యాయులను మైదాన ప్రాంతానికి పంపించాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ని బదిలీ చేయాలని, కేజీ బీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్స్ ని అమలు చేయాలని, మోడల్ స్కూల్స్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు మాదిరిగా సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలని, రెసిడెన్షియల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా 62 సంవత్సరాల వరకు సర్వీస్ ను పొడిగించాలని, మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పెంచాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను అప్పగించ వద్దని, గతంలో మాదిరిగానే నెలనెలా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# బైక్ లో దూరి హల్ చల్ చేసిన నాగుపాము



రావికమతం, జూన్ 17, మేజర్‌న్యూస్: మండల కేంద్రం హెచ్చిసి బంకు సిబ్బంది బైక్ లో నాగుపాము దూరి హల్ చల్ చేసింది. బంకు సిబ్బంది లక్ష్మణరావు తన బైక్ ను ఆదివారం రాత్రి బంకులో పార్కు చేశారు. తిరిగి సోమవారం ప్రయాణానికి సిద్ధపడగా బైక్ స్టార్ట్ కాలేదు.దీంతో సీటు విడదీయగా లోపల దాక్కున్న నాగుపాము పడగ విప్పి బస్సుల కొడుతూ భయ భ్రాంతులకు గురిచేసింది. పెట్రోల్‌కు వచ్చిన వినియోగదారులు వెనుకడుగు వేసినప్పటికీ సిబ్బంది చొరవ తీసుకొని పామును హతమార్చారు.